# Times of India, Main Edition, Hyderabad
On Sep 5th 2020

AGENT

g on to: www.toi.in/teacher

# Helping rural youth chase their dreams

Preeti.Biswas
@timesgroup.com

**Hyderabad:** Venkat Dinesh Dinakurthi has let go of his dream to crack the civil service examination. He, however, decided to share his eight years of experience with those who share the same dream of being a civil servant.

Dinakurthi, 29, who teaches in multiple civil services coaching centres in Hyderabad, started a Telugu podcast (UPSC Radio with DVD podcast) in 2019 to reach out to thousands of aspirants who don't have access to study material and coaching. Dinakurthi runs the podcast on various platforms such as Gaana, Jio Saavn, Google and Apple. "I teach at coaching centres during weekdays and prepare content for podcasts during the weekend. In my podcast, I have covered current affairs, government schemes and policies and also get guests who enlighten aspirants on how to go about civil exam preparations," said Dinakurthi.

The teacher has set up a make-shift studio at his residence in Chanda Nagar, Hyderabad and has also invested in primary equipment such as a mike from his own pocket. With over 25,000 listeners on various platforms, his podcast UPSC Radio was recently listed as the top 27th podcast in the education category on Apple podcasts. "I realised that many aspirants, especially in rural areas and districts, don't have access to coaching institutions and study material. Many prefer studying in Telugu. That's when I decided to start a podcast wherein, I guide aspirants on how to prepare for civils," said Dinakurthi.

MAGZTER

MAGZTER

Clipped from - The Times of India Hyderabad - September 05, 2020
Read it digitally on the Magzter app

# Eenadu, Chaduvu (Featured Story)
**17th Aug 2020**


ఈనాడు
epaper.eenadu.net

# చదువు

17
హైదరాబాద్
సోమవారం ఆగస్టు 17, 2020
ఈనాడు
■ e-mail: edc@eenadu.in

**పాఠశాల, కళాశాల విద్యార్థులే కాదు.. ఉద్యోగార్థులూ కొవిడ్ పరిణామాల కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యేవారూ ఇందుకు మినహాయింపు కాదు. ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నిస్తూ మార్గనిర్దేశం కోసం చూస్తున్న ఇలాంటివారు 'యూపీఎస్‌సీ రేడియో పాడ్‌కాస్ట్' సహాయం అందుకోవచ్చు. దీనిద్వారా వివిధ సబ్జెక్టు అంశాలపై అవగాహన పెంచే రేడియో ప్రసారాలను తెలుగులో ఉచితంగా వినవచ్చు. పోటీపరీక్షలకు అవసరమైన పరిజ్ఞానం పెంచుకోవచ్చు!**

# పోటీ పాఠాలు తెలుగులోనే!




సివిల్స్, గ్రూప్స్ ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కఠినమైన సాధన అవసరమవుతుంది. ఎక్కువ పోటీతోపాటు పరీక్షలో కఠినత్వం కూడా ఇందుకు కారణం. అందుకే చాలామంది నిపుణుల సాయం, మార్గదర్శకత్వం తీసుకుంటుంటారు. బోధన తరగతులకు హాజరవుతుంటారు. కొవిడ్ కారణంగా చాలామందికి ఈ అవకాశం లేకుండా పోయింది. యూపీఎస్‌సీ రేడియో పాడ్‌కాస్ట్ ఇలాంటివారికి సాయమందిస్తోంది. ఆయా ప్రభుత్వ పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహనను ఇస్తూ మార్గనిర్దేశం చేస్తోంది. కొవిడ్ విపత్తుకు చాలా ముందే 2019 అక్టోబరులో ఈ ప్రసారాలను ప్రారంభించారు.

దినేష్ దింటకుర్తి, నిఖిల్ దింటకుర్తి అనే సోదరులు ఈ రేడియో ప్రసారాలను ప్రారంభించి నిర్వహిస్తున్నారు. ఒకరు హోస్టుగా, మరొకరు ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. జాగ్రఫీ, వర్తమాన అంశాలపై అవగాహన ఉన్న దినేష్ ఇండియా ఇయర్ బుక్‌నూ, నిర్దిష్ట సబ్జెక్టులపై వివిధ ప్రామాణిక పుస్తకాల సారాన్ని తెలుగులోకి అనువదించి తన గొంతుతో వివరిస్తుంటాడు. ప్రసారాలకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని నిఖిల్ అందిస్తుంటాడు. ప్రధానంగా ది హిందూ, ఈనాడు దినపత్రికల్లో ప్రచురించే వార్తా కథనాల, సంపాదకీయాల ఆధారంగా వర్తమాన వ్యవహారాలను రూపొందిస్తుంటారు.

కోచింగ్ సంస్థల నుంచి శిక్షణ తీసుకోలేకపోతున్నవారికి సాయమందించాలనేది వీరి ఉద్దేశం. ఉద్యోగం చేస్తూ సన్నద్ధతకు ఎక్కువ సమయం కేటాయించలేనివారికీ, విద్యార్థులకూ, పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్న విద్యార్థులకూ.. అందరికీ సాయపడేలా దీన్ని రూపొందించారు. పనిచేసుకుంటూనే పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే వీలు ఈ రేడియో పాడ్‌కాస్ట్ ద్వారా కలుగుతుంది. మొత్తంగా పని ఉన్నపుడూ, ఖాళీ సమయాల్లో వీలున్నప్పుడల్లా వింటూ సన్నద్ధమవొచ్చు. పైగా ఈ సమాచారాన్ని తెలుగులోనే అందిస్తున్నారు.

## రెండు సీజన్లు

పాడ్‌కాస్ట్‌లో రెండు సీజన్లు అందుబాటులో ఉన్నాయి. సీజన్-1లో కరెంట్ అఫైర్స్, సీజన్- 2లో ప్రభుత్వ విధానాల విశ్లేషణ, జాగ్రఫీ, ప్రభుత్వ పథకాలు మొదలైన అంశాలున్నాయి. ప్రతి సోమ, బుధ వారాల్లో ఉదయం 6 గంటలకు కొత్త ఎపిసోడ్లను విడుదల చేస్తారు. మెటీరియల్ వెబ్‌సైట్‌లో ఆడియో, వీడియో రెండు విధానాల్లో అందుబాటులో ఉంటుంది.

ఆసక్తి ఉన్నవారు గూగుల్ పాడ్‌కాస్ట్, ఆపిల్ పాడ్‌కాస్ట్, గానా (మ్యూజిక్ స్ట్రీమింగ్ ఆప్), యూట్యూబ్, ఆర్ఎస్ఎస్, ఇతర పాడ్‌కాస్టుల్లో ప్రయత్నించవచ్చు. పూర్తివివరాలకు వెబ్‌సైట్- www.upscradio.in/podcast ను సందర్శించవచ్చు. సందేహాలు తీర్చుకోవటానికి ఈ-మెయిల్ (upscradio@gmail.com) ద్వారా సంప్రదించవచ్చు.

### ఏయే అంశాలు?

- పోటీ పరీక్షల సన్నద్ధత విధానం
- చదవాల్సిన పుస్తకాలు
- సన్నద్ధత సమయంలో చదవకూడని అంశాలు
- వర్తమాన వ్యవహారాల విశ్లేషణ
- అన్ని స్టాటిక్ సబ్జెక్టులు
- శ్రోతలు కోరిన అంశాలు... వీటి గురించి వివరిస్తారు.

ఇప్పటివరకూ దాదాపు 10 వేల మంది వరకూ పోటీ పరీక్షార్థులు ఈ ప్రసారాలను వినియోగించుకున్నారు.



# Namaste Telangana (Cover Story)
**24th Jan 2021**







## స్థానికమే కీలకం



మన దేశంలో ఉన్న భిన్నమైన భాషల కారణంగా, పాడ్‌కాస్ట్ ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న మార్కెట్‌గా నిలిచాం. తెలుగులో ఇప్పుడు చాలా పాడ్‌కాస్టులే వస్తున్నాయి. నాణ్యతాపరంగా మరింత జాగ్రత్త పడితే, వ్యక్తీకరణలో ప్రయోగాలు చేస్తే తిరుగుండదు. మన దగ్గర పాడ్‌కాస్టులు వినే అలవాటు పెరగడానికి లాక్‌డౌన్ కూడా కొంత సాయపడింది. ఆ సమయంలో మేం అనూహ్యమైన ఎదుగుదలను గమనించాం. ముఖ్యంగా చిన్నపాటి నగరాల ప్రజలు కూడా పాడ్‌కాస్టులకు అలవాటు పడటం సంతోషించదగ్గ పరిణామం. ఆ మార్పు స్థిరంగా ఉండిపోవడం మరో విశేషం. గత ఐదేండ్లుగా తెలుగులో ఆడియోబుక్స్ పెరిగిపోయాయి. కానీ ఒక సమస్య మాత్రం లేకపోలేదు. డేటా ఇంచుమించు ఉచితంగా దొరుకుతున్న ఈ రోజుల్లో, అందులోని కంటెంట్ కూడా ఉచితంగానే లభించాలనే అపోహలో ఉన్నారు చాలామంది. ఒక నాణ్యమైన సేవని అందించడానికి ఎంతో కృషి అవసరం అన్న విషయాన్ని సమాజం గ్రహించాలి. కష్టానికి తగ్గ ప్రతిఫలాన్ని ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలి. అప్పుడే ఈ శ్రవణ మాధ్యమాలు, అందులో స్థానిక భాషలు నిలదొక్కుకునే అవకాశం ఉంటుంది.

**- పద్మప్రియ**
**(సునో ఇండియా సహ-వ్యవస్థాపకురాలు)**

## మొదటివాడే కొనసాగుతున్నాడు...

నేను చదువుకునేటప్పుడే మంచి ప్లేస్‌మెంట్ వచ్చింది. కానీ సివిల్ సర్వీసెస్ మీద మక్కువతో ఆ పరీక్షలు రాయడం మొదలుపెట్టాను. అయిదుసార్లు రాసిన తర్వాత, ఆ పరీక్షలకి సిద్ధమయ్యే ప్రక్రియలోనే చాలా లోటుపాట్లు ఉన్నాయని అర్థమైంది. నేను అనుకున్నది సాధించలేకపోయినా, ఆ అనుభవంతో కోచింగ్ ఇవ్వడం మొదలుపెట్టాను. వారాంతాల్లో దిగువ మధ్యతరగతి వాళ్లకి ఉచితంగా క్లాసులు చెప్పేవాడిని. ఇలాంటి సమయంలోనే నాకు పాడ్‌కాస్టుల గురించి తెలిసింది. ఈ మాధ్యమం ద్వారా 2019 నుంచి యూపీఎస్సీ పరీక్షలకు అవసరమయ్యే విజ్ఞానాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నాను. సీజన్-2లో అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పాడ్‌కాస్టులు రూపొందించాను. ఇక లాక్‌డౌన్ సమయంలో సీజన్ 3 మొదలుపెట్టి కరెంట్ అఫైర్స్, ప్రభుత్వ పథకాలు లాంటి పాడ్‌కాస్టులు అందించాను. ఇవన్నీ దేశవ్యాప్తంగా చాలాసార్లు ట్రెండింగ్ అయ్యాయి! ఇక నాలుగో సీజన్‌లో వేర్వేరు ప్రభుత్వ శాఖల అధికారులను గురించి చెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటివరకూ దాదాపు 60 పాడ్‌కాస్టులను రూపొందించాను. వీటిని 90వేల మంది విన్నారు. వీటివల్ల ఎంతో మేలు జరిగిందంటూ వందలమంది స్పందించారు. ఇదంతా కూడా నా వ్యక్తిగత ఆసక్తితో చేసిన ప్రయత్నమే!

**- దినేష్**

## వేడివేడిగా.. 'పూరి'!



ప్రయాణం చేసేటప్పుడు, పనిలో ఉన్నప్పుడు బోర్ కొట్టకుండా ఉండటం కోసం పాటలు వింటాం. కానీ అమెరికా, జర్మనీల్లో పాటల బదులు పాడ్‌కాస్ట్ వినే సంప్రదాయం పెరిగిపోయింది. మన దగ్గరా ఆ మాధ్యమం అందుబాటులో ఉన్నప్పటికీ మిలీనియల్ తరానికే అది పరిమితమన్న భావన ఉండేది. సినీ దర్శకుడు పూరీ జగన్నాథ్ దానికి ముగింపు పలికారనే చెప్పాలి. ఇది పాడ్‌కాస్టర్లే ఒప్పుకొంటున్న మాట! లాక్‌డౌన్ సమయంలో 'పూరి మ్యూజింగ్స్' మొదలుపెట్టి వందకు పైగా పాడ్‌కాస్టులను అందించారు పూరీ. యుద్ధం నుంచి శాంతి వరకు, చరిత్ర నుంచి వర్తమానం వరకు తన మనసులో దాచుకున్న ప్రతి భావాన్నీ శ్రోతలతో పంచుకున్నారు. కోట్లమంది శ్రోతలు వీటిని ట్రెండింగ్ చేశారు. ఇదే బాటలో మరో దర్శకుడు హరీష్ శంకర్ మొదలుపెట్టిన 'సౌండ్స్ గుడ్' పాడ్‌కాస్టుకి కూడా మంచి స్పందనే వస్తున్నది. ఎవరైనా సరే, తమ ఆలోచనలను పంచుకోవడానికి ఇది ఓ వేదిక అన్న బ్రాండ్ ఇమేజ్ వచ్చేసింది.

**Andhra Jyothi**
**Sunday Magazine**
**13th Oct 2019**



దినేష్ సివిల్ సర్వీసు విద్యార్థులకు పాఠాలు చెబుతుంటారు. సాంఘిక శాస్త్రం, కరెంట్ అఫైర్స్ తన ప్రత్యేకత. క్లాస్‌కు వచ్చేవారికి తన పాఠాలు ఎంతోకొంత ఉపయోగ పడుతున్నాయనే విశ్వాసం తనది. కానీ కోచింగ్ తీసుకోలేనివారి పరిస్థితి ఏమిటి? అలాంటివారి కోసం కొన్ని యూట్యూబ్ వీడియోలు రూపొందించాడు దినేష్. కానీ ఓ నాలుగైదు ఎపిసోడ్లకే చేతిచమురు వదిలిపోయింది. అప్పుడు వచ్చిందీ పాడ్‌కాస్ట్ ఐడియా! సివిల్స్ పరీక్షార్థుల కోసం తెలుగులో, ఆ మాటకొస్తే దేశంలోనే మొట్టమొదటి పాడ్‌కాస్ట్ సిరీస్ ఇది. దీనికి మంచి



# The New Indian Express

**on 21st July 2020**

## TELUGU PODCASTS TO CHECK OUT

Samvedh as Samvedh Sagas: About travelling ( https://anchor.fm/samvedh-vegi )

Goutham as Goutham Gateways: Feel-good stories (https://anchor.fm/goutham-p)

Vivek's Grow Everyday about practical ideas and insights to grow every single day (https://anchor.fm/vivekravikiran/episodes/1-Start-To-Grow--Grow-Everyday-Telugu-Podcast-by-Vivek-Ravi-Kiran-ecj697)

Dinesh's UPSC Radio about all information such as notifications, application last dates etc for competitive exams in Telugu (https://anchor.fm/dineshdintakurthi)

**Credits: Mana Telugu Podcasts Article by The New Indian Express on 21st July 2020**